రేపు 10కె, 5కె రన్ పోటీలు : సీపీ శ్వేత

సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఈనెల 12న తెలంగాణ రన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సీపీ శ్వేత తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రన్ కార్యక్రమంలో భాగంగా 10కె, 5కె రన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి నిర్వహించడం జరుగుతుందన్నారు. అసక్తి ఉన్న యువతి యువకులు 10కె, 5కె రన్ పోటీలలో పాల్గొన్నాలన్నారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతితో పాటు మెడల్స్ అందివ్వడం జరుగుతుందన్నారు. 5కె పరుగు పోటీలు ఉదయం 5.30కి ప్రారంభం అవుతాయన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ప్రారంభమై కాంచీట్, నర్సాపూర్, అంబేద్కర్ చౌరస్తా మీదుగా కొత్త బస్టాండ్ చేరుకొని తిరిగి అదే రూట్లో డిగ్రీ కళాశాల వద్దకు చేరుకుంటుందన్నారు. 10కె రన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ప్రారంభమై 5కె రన్ రూట్లలలో కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువతి, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో యువ రైతు ఆత్మహత్య

చిన్నశంకరంపేట,జూన్ 10, ప్రభాతవార్త: ఆర్థిక ఇబ్బందులతో యువ రైతు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చిన్నశంకరంపేట మండలం ధర్పల్లి గ్రామంలో శనివారం జరిగింది. ఎస్ఐ సుభాష్ గౌడ్ కథనం ప్రకారం... గ్రామానికి చెందిన సల్లరాధ,కుమార్ దంపతులు వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు. కుమార్ ఓ ప్రవేటు సీడ్ పరిశ్రమలో పని చేసుకుంటూ, వ్యవసాయ పనులు చేస్తుండేవాడు. గత మూడు నెలలుగా పరిశ్రమలో ఉద్యోగం మానేసి ఇంటి వద్దనే ఉంటున్నాడు. ఇల్లు గడవడానికి చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలువక మనస్థాపానికి లోనయ్యాడు. గత నెల 30న కుమార్ తన వ్యవసాయ పోలం వద్ద పురుగుల మందును సేవించాడు. గమనించిన కుటుంబసభ్యులు నార్సింగి ఓ ప్రవేటు ఆసుపత్రికి తరలించి నాలుగు రోజుల పాటు చికిత్స అందించారు. పరిస్థితి విషమించడంతో భాగ్యనగరంలోని నిమ్స్ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. భార్య సల్ల రాధ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపారు. మృతునికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తే ఉన్నారు.

పరీక్ష కేంద్రాలను పరిశీలిస్తున్న అడిషనల్ డీసీపీ అడ్మిన్ మహేందర్

నేడు గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష

20 పరీక్షా కేంద్రాలలో హాజరు కానున్న 7786 మంది అభ్యర్థులు

సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

గ్రూప్-1 ప్రిలిమినరి పరీక్ష నిర్వహణకు జిల్లాలో పకడ్బంధీ ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈనెల 11న ఉదయం 10.30 నుంచి నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు గ్రూప్-1 ప్రిలిమినరి పరీక్ష నిర్వహించనున్నారు. జిల్లాలో 20 సెంటర్లలో 7786 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారు. గదులలో పరీక్ష రాసే అభ్యర్థుల సౌకర్యవంతంగా కూర్చునేలా ఫర్నిచర్, లైట్లు, ఫ్యాన్లు ఏర్పాట్లు చేశారు. చీఫ్ సూపరింటెండెంట్ గది లో విధిగా సిసి కెమోరాలు ఏర్పాటు చేశారు. అభ్యర్థులను ఉదయం 8 గంటల నుంచి బయట చెకింగ్, బయోమెట్రిక్ అయిన తర్వాతనే లోనికి పంపడానికి ఏర్పాట్లు చేశారు. పరీక్ష సమయానికి 2 గంటల ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని అధికారులు సూచించారు. 10.15 పరీక్ష కేంద్రాల గేట్ మూసివేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ ఇప్పటికే స్పష్టమైన అదేశాలు జారీ చేశారు. వికలాంగుల కోసం ప్రైమ్ లను అందుబాటులో ఉంచారు. ఎలాంటి పోరపాట్లు జరగకుండా జిల్లాలో పకడ్బంధీగా పరీక్షను నిర్వహించడానికి తగు ఏర్పాట్లు చేశారు.

పరీక్ష కేంద్రాలను పరిశీలించిన అడిషనల్ డిసిపి అడ్మిన్

అడిషనల్ డీసీపీ అడ్మిన్ సందెపొగు మహేందర్ శనివారం సీపీ శ్వేత అదేశాల మేరకు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి పరీక్షా కేంద్రం వద్ద బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. అలాగే ప్రతి పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. జిల్లాలో 20 పరీక్షా కేంద్రాల వద్ద పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షకు వచ్చే అభ్యర్థులను పూర్తిస్థాయిలో తనిఖీ చేసిన తర్వాతే లోనికి పంపించాలని పోలీసు అధికారులకు, సిబ్బందికి సూచించారు. విధులు కేటాయించిన పోలీసు అధికారులు, సిబ్బంది సమయానికి వచ్చి బందోబస్తు నిర్వహించాలన్నారు.

కేతకి ఆలయంలో ఇంటలిజెన్స్ ఎస్పీ పూజలు

ఇంటలిజెన్స్ ఎస్పి శిరీషకు స్వాగతం పలుకుతున్న అర్చకులు

ఝరాసంగం, జూన్ 10, ప్రభాతవార్త: మండల కేంద్రంలో పార్వతీ దేవి సమేతంగా కొలువున్న శ్రీకేతకి సంగమేశ్వరస్వామి ఆలయాన్ని శనివారం హైద్రాబాద్ ఇంటలిజెన్స్ ఎస్పి శిరీష కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయానికిచేరుకున్న ఎస్పి శిరీష కుంటుంబ సభ్యులను అర్చకులు పూర్ణకుంభంతో ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు బసవయ్యస్వామి, దిలీప్‌కుమార్ జ్యోషి, వీర్‌సంగయ్యస్వామి, గురులింగయ్యస్వామిలు వేద మంత్రాలు వల్లిస్తుండగా స్వామి వారికి రుద్రాభిషేకం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఇంటలిజెన్స్ ఎస్పి శిరీష కుటుంబ సభ్యులను ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఝరాసంగం ఎస్ఐ రాజేందర్‌రెడ్డి, సత్యనారాయణ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ గ్రామ పంచాయతీగా కొత్తూర్(బి)

ఉత్తమ పంచాయతీ సర్పంచ్‌ను సన్మానిస్తున్న మంత్రి హరీష్‌రావు

జహీరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త: జిల్లా ఉత్తమ గ్రామ పంచాయతీగా మండలంలోని కొత్తూర్(బి) గ్రామ పంచాయితీ ఎంపికయింది. ఉత్తమ గ్రామ పంచాయితీగా ఎంపికయిన కొత్తూర్(బి) గ్రామ సర్పంచ్ జగన్మోహన్‌ను శనివారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో కొనసాగుతున్న దశాబ్ది ఉత్సవాల్లో రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావులు అవార్డును అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. కొత్తూర్(బి) పంచాయితీని జిల్లాలోని ఇతర పంచాయితీలు ఆదర్శంగా తీసుకుని తమ పంచాయితీలను సైతం ఆదర్శంగా ఉండేలా చూడాలని జిల్లా సర్పంచ్‌లను మంత్రి సూచించారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, ఎంపిఒ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 124 కేసుల పరిష్కారం

-న్యాయమూర్తి సూరికృష్ణ

జహీరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త: మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని కోర్టు కాంప్లెక్స్‌లో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో సివిల్ విభాగంలో6 కేసులు, క్రిమినల్ విభాగంలో 48 కేసులు 60 బ్యాంక్ పిఎల్పీ, 3అడ్మిషన్ కేసులు, 7 ఎక్సైజ్ కేసులను పరిష్కరించి, 66లక్షల 62వేల 180 రూపాయలను వసూలు చేసినట్లు సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటి చైర్మన్ కె సూరికృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

జహీరాబాద్‌లో లోక్ అదాలత్ నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజా సంక్షేమమే సుపరిపాలన

జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

పరిపాలనలో ప్రజా సంక్షేమమే ప్రాధాన్యతగా ఉంటేనే సుపరిపాలన అంటారని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం జిల్లా కలెక్టరేట్‌లో సుపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజల సంక్షేమం కేంద్ర బిందువుగా అధికారులు పనిచేస్తే సుపరిపాలన సాధ్యమవుతుందన్నారు. సుపరిపాలనలో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ఎన్జీవోలు, న్యాయ, పోలీసు వ్యవస్థ, మీడియా రంగం కలిసి ఉంటాయన్నారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత సిఎంగా కెసిఆర్ బాధ్యతలు చేపట్టి ప్రజా సంక్షేమం కోసం విప్లవాత్మకమైన కార్యక్రమాలను తీసుకు రావడం వల్ల రాష్ట్రంలో సుపరిపాలన సాధ్యమైందన్నారు. సిఎం కెసిఆర్ ఆలోచనతో నూతనజిల్లాలు, మండలాలు, రెవెన్యూ, పోలీసు ఇంజనీరింగ్, వ్యవసాయ డివిజన్లు తదితర

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

శాఖలలో నూతనంగా ఏర్పాటు చేయడం వలన పరిపాలనలో వికేంద్రీకరణ జరిగి అన్ని వర్గాలకు అన్ని ప్రాంతాలకు చేరువై ప్రజా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయన్నారు. సంక్షేమం, విద్య, వైద్యం, అరోగ్యం, వ్యవసాయం, మౌలిక వసతుల కల్పన, మహిళా సంక్షేమం, రెవెన్యూ, పోలీసు తదితర అన్ని శాఖలలో అవాంఛనీయ మార్పులు సంభవించి ప్రజలకు సుపరిపాలన అందడంతో జీవన విధానంలో గుణాత్మకమైన మార్పు వచ్చిందన్నారు. ప్రజలతో ప్రేమగా మెలిగి ప్రజల సమస్యలు పరిష్కరించాలన్నారు. రాష్ట్ర ఆర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు నిరంతరం సిద్దిపేట నియోజకవర్గంతో పాటు జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్లు ముజామిల్‌ఖాన్, శ్రీనివాస్‌రెడ్డి, సీపీ శ్వేత తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రెహమాన్, వివిధశాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా మార్మోగేలా రాష్ట్ర సంక్షేమ పథకాలు

ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు

సంగారెడ్డి బ్యూరో, జూన్ 10, ప్రభాతవార్త:

ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే అనేక ఇబ్బందులు తప్పవని పలువురు ఉద్యమ సమయంలో చెప్పారని కానీ సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజలు తల ఎత్తుకునేలా చేసిన ఘనత నేడు దేశవ్యాప్తంగా మారుమోగెలా సంక్షేమ ఫలాలు, అభివృద్ధి పథకాలతో ముందుందని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. శనివారం సంగారెడ్డి జిల్లా సుపరిపాలన దినోత్సవం సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ తెలంగాణ వ్యతిరేక శక్తుల ఆరోపణలు తప్పని నిరూపించారని తెలిపారు. అన్ని రంగాల్లో 24 గంటల విద్యుత్‌తో తెలంగాణ వెలుగుల జిలుగుగా మారిందన్నారు. పరిశ్రమల అభివృద్ధి సాధ్యమైందన్నారు. నాడు ఏ కారణాలు అయితే చెప్పి తెలంగాణను అడ్డుకున్నారో, ఎలాంటి అనుమానాలు పెట్టారో, తెలంగాణను వ్యతిరేకించిన వారు తప్పుచేశామన్నారు.ఆన్‌లైన్ ఆడిట్‌లో ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. కేంద్ర మంత్రుల సబ్ కమిటీ వేసి మన మోడల్ దేశవ్యాప్తంగా చేయాలని చూస్తున్నారని తెలిపారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి పథకాలు దేశానికి రోల్ మోడల్‌గా నిలిచాయన్నారు. చిన్న జిల్లాల ఏర్పాటు, కలెక్టర్లు పెరగడంవల్ల ప్రజలకు మంచి సేవలు అందుతున్నాయన్నారు. కొత్త జిల్లా తర్వాత 769 కొత్త అధికారులు ఒక్క సంగారెడ్డిజిల్లాకు వచ్చారని పేర్కొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

ఏళ్ల తరబడి కొట్లాడిన మండలాలు ఇవ్వలేదరని, సీఎం కేసీఆర్ తొమ్మిది కొత్త మండలాలను ఏర్పాటు చేశారని చెప్పారు. 190 కొత్త పంచాయతీలను చేసుకున్నామని, తండాలు పంచాయతీలుగా చేస్తామని కాంగ్రెస్ మానిఫెస్టోలో పెట్టి మోసం చేసిందని ఆరోపించారు. ఈ దేశంలో అందరికీ సంఘం ఉందని, కానీ దేశానికి అన్నం పెట్టే రైతన్నలకు సంఘం లేదన్నారు. అందుకే 116 రైతు వేదికలు జిల్లాలో ప్రారంభించామని, బిజెపి వాళ్లు ఢిల్లీలో అవార్డులు ఇస్తూనే గల్లీలో తెలంగాణపై విమర్శలు చేస్తున్నారన్నారు. తెలంగాణ అభివృద్ధి చెందిందని, కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఇవ్వడం లేదన్నారు. దళారీ వ్యవస్థ కావాలని కాంగ్రెస్ కోరుకుంటోందని, అందుకే మా పాలన తెస్తాం అంటున్నారని విమర్శించారు.

తెలంగాణ సీఎం కేసీఆర్ హయంలో ఎంతో అభివృద్ధి చెందిందని, కులం, మతం చూడకుండా పథకాలను అర్హులకు అందించడం జరుగుతుందన్నారు. తొమ్మిదేళ్ల కేసీఆర్ పాలనలో అభివృద్ధి పరుగులు పెట్టిస్తూ సుపరిపాలన అందిస్తున్నారన్నారు. తెలంగాణ నేడు దేశానికే దిక్సూచిగా నిలుస్తోందన్నారు. సమావేశంలో తెలంగాణ రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే మాణిక్‌రావు, డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, జిల్లా ఎస్పి రమణకుమార్, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ మున్సిపాలిటీ చైర్మన్‌కు అవార్డును అందచేస్తున్న మంత్రి హరీష్‌రావు

ఉత్తమ మున్సిపాలిటీగా తెల్లాపూర్

-చైర్మన్‌కు అవార్డును అందచేసిన మంత్రి హరీష్‌రావు

రామచంద్రాపురం, జూన్ 10, ప్రభాతవార్త: తెల్లాపూర్ మున్సిపాలిటీని ఉత్తమ మున్సిపాలిటీగా ప్రభుత్వం ప్రకటించింది. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని గోకుల్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్తమ మున్సిపాలిటీ చైర్మన్ లలితా సోమిరెడ్డిని మంత్రి హరీష్‌రావు శాలువాతో సత్కరించి అవార్డును అందచేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ బి శ్రీనివాస్‌ను అభినందించారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు నాగరాజు, శ్రీశైలం, సుచరిత, కే జ్యోతి, చిట్టి, విజయలక్ష్మి, సౌందర్య, శ్రీపాల్, నాగవీర బాలాజీ, శ్రీనివాస్, కృష్ణ మోహన్, యస్ సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ మండల ప్రజా పరిషత్‌గా మొగుడంపల్లి

-మంత్రి నుంచి అవార్డు అందుకున్న ఎంపిపి, జడ్పీటిసి

జహీరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:

కొత్తగా ఏర్పాటు చేసిన మండల ప్రజా పరిషత్‌లలో ఉత్తమ ఎంపిపిగా మొగుడంపల్లిని ఎంపిక చేశారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో నిర్వహిస్తున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖామాత్యులు తన్నీరు హరీష్‌రావు మొగుడంపల్లి ఎంపిపి అధ్యక్షురాలు ప్రియాంక గుండారెడ్డి, జడ్పీటిసి సభ్యురాలు అరుణ మోహన్‌రెడ్డికి అందచేశారు. ఎంపిపి, జడ్పీటిసిలకు ఘనంగా సత్కరించి అవార్డులను మంత్రి అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, ఎంపిడిఒ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపిపి, జడ్పీటిసిలకు అవార్డును అందచేస్తున్న మంత్రి హరీష్‌రావు

సిద్ధిపేటకు దీటుగా పటాన్‌చెరు అభివృద్ధి : ఎమ్మెల్యే

- మంత్రి హరీష్‌రావుతో కలిసి కొల్లూరు నూతన పోలీస్‌స్టేషన్ ప్రారంభం.. మల్లికార్జునస్వామి, బీరప్ప, విశ్వకర్మ దేవాలయాలకు భూమిపూజ

పటాన్‌చెరువు, జూన్ 10, ప్రభాతవార్త:

పటాన్‌చెరువు నియోజకవర్గాన్ని సిద్ధిపేటకు దీటుగా అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శనివారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో నూతనంగా ఏర్పాటైన కొల్లూరు పోలీస్ స్టేషన్‌ను మంత్రి హరీష్‌రావుతో కలిసి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం మల్లికార్జున, బీరప్ప, విశ్వకర్మ దేవాలయాల నిర్మాణాలకు భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ దశాబ్ది కాలంగా అపరిష్కృతంగా ఉన్న భూకేటాయింపు సమస్యను మంత్రి హరీష్‌రావు సహకారంతో పరిష్కరించుకుని ఆరు ఎకరాలను తెల్లాపూర్ మున్సిపాలిటీకి అందించడం జరిగిందన్నారు. గత మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీమేరకు మల్లికార్జున, బీరప్ప, విశ్వరక్మ దేవాలయాల నిర్మాణాలకు భూమి కేటాయించడంతో పాటు నిర్మాణానికి సహకరిస్తానన్నారు. పటాన్‌చెరువు పట్టణంలో రూ.300కోట్లతో నిర్మించ తలపెట్టిన సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణ పనులకు త్వరలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఆలయ నిర్మాణాలకు భూమిపూజ చేస్తున్న మంత్రి, ఎమ్మెల్యే, అధికారులు, ప్రజాప్రతినిధులు

ఉస్మాన్‌నగర్ పరిధిలో ఐటీ పరిశ్రమల కోసం ఇప్పటికే భూమిని సేకరించడం జరిగిందని, త్వరలో ఏర్పాటుకు కృషి చేయాలని ఆయన మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, మున్సిపల్ చైర్మన్ లలితాసోమిరెడ్డి, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, మున్సిపల్ వైస్ చైర్మన్ రాములుగౌడ్, అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, కార్పొరేటర్లు సింధు ఆదర్శ్‌రెడ్డి, పుష్పనగేష్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు దేవేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

జిల్లాల పునర్విభజనతో సుపరిపాలన

-ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్ అర్బన్, జూన్ 10 ప్రభాతవార్త: జిల్లాల పునర్విభజనతో సిఎం కెసిఆర్ సుపరిపాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సుపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ రోహిణి ప్రియదర్శినితో కలిసి ఆమె జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతనంగా మెదక్ జిల్లా ఏర్పాటుతో పాటు రెండు రెవెన్యూ డివిజన్లు, మూడు మున్సిపాలిటీ, 6 మండలాలు, 157 గ్రామ పంచాయతీల ఏర్పాటు ద్వారా ప్రజలకు మరింత చేరువై సుపరిపాలన, మానిటరింగ్ చేయటం సులువైందన్నారు. అన్ని కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో ఉండే విధంగా నిర్మించిన సమీకృత నూతన కలెక్టరేట్, జిల్లా పోలీసు కార్యాలయ భవనాలు త్వరలో ప్రారంభించుకోబోతున్నామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు శాఖకు ఇన్నోవా వాహనాలు, నిధుల కేటాయింపు, షీటీమ్‌లను ఏర్పాటుచేసి షెండ్లీ పోలీస్ వాతావరణం కల్పించడం జరిగిందన్నారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి ద్వారా సౌకర్యాలు ఏర్పడ్డాయన్నారు. ఇదే తెలంగాణ సాధించిన ప్రగతికి గీటురాయని అన్నారు.నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల సౌలభ్యం కోసం పాలన వ్యవస్థను వికేంద్రీకరించి అందిస్తున్న సుపరిపాలనపై దేశం యావత్తు ఆశ్చర్యం వ్యక్తం చేస్తుందరు.త్వరలో జిల్లాకు కాళేశ్వరం జలాలు పూర్తిస్థాయిలో వస్తే ఇంకా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ ప్రజలకు చేరువలో మానవీయ కోణంలో పారదర్శకంగా సేవలందిస్తున్న ప్రభుత్వం ఉత్తమమని, ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకే చేరువలో సుపరిపాలన అందిస్తూ మన్ననలు పొందుతున్నదన్నారు. ప్రతి కార్యక్రమంలో పారదర్శకంగా ఉండేలా ఆన్‌లైన్ వ్యవస్థను పటిష్టపరిచి టీఎస్ ఐపాస్, టీఎస్ బీపాస్, ధరణి, మీసేవ వంటి విధనాల ద్వారా ఒక్క పైసా ఖర్చు లేకుండా గడువులోగా అనుమతులిస్తున్నదన్నారు. ఎస్పీ రోహిణి ప్రియదర్శిని మాట్లాడుతూ రాష్ట్రం, దేశం అభివృద్ధి, శాంతిభద్రతలపై ఆధారపడి ఉంటుందని, శాంతిభద్రతలు అందువులో ఉంటే అభివృద్ధి వికసిస్తుందని అన్నారు. అంతకుముందు సుపరిపాలన దినోత్సవ కరపత్రాన్ని ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం ప్రగతి నివేదికను వినిపించారు. ఆ తరువాత ఉత్తమ సేవలందించిన ఉద్యోగులను ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రతిమసింగ్, రమేష్, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, బొంది రవీందర్‌గౌడ్, వివిధ మండలాల అధ్యక్షులు శేరి నారాయణరెడ్డి, హరికృష్ణ, సిద్ధిరాములు, వినోద, జెడ్పీటీసీ కృష్ణారెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు కొల్చారంలో కవి సమ్మేళనం

జిల్లా కలెక్టర్ రాజర్షిషా

కొల్చారం, జూన్10 ప్రభాతవార్త: తెలంగాణ సాహిత్య దినోత్సవంలో భాగంగా ఈ నెల 11న ఆదివారం కవి సమ్మేళనం నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ రాజర్షిషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రావతరణ ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న తెలంగాణ సాహిత దినోత్సవం సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం 4 గంటలకు కొల్చారం గ్రామంలోని లైబ్రరీ ముందున్న మల్లినాథ సూరి విగ్రహానికి పూలమాలలతో సాహిత నీరాజన కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షిషా, అడిషనల్ కలెక్టర్ రమేష్, రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులు, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు హాజరు కానున్నారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం : ఎంపిడిఒ

కొల్చారం, జూన్ 10 ప్రభాతవార్త: ఈనెల 12న సోమవారం ఉదయం 11.30 గంటలకు కొల్చారం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో గణేష్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ మంజుల కాశీనాథ్ అధ్యక్ష తన ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఈ సమావేశానికి మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీల చైర్మన్లు, వివిధ శాఖల అధికారులు తమ నివేదికలతో హాజరు కావాలని అన్నారు.

ఉపాధ్యాయుల నియామకాలు ఎప్పుడు?

టిపిసిసి నేత నరోత్తం

జహీరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:

విద్యా సంవత్సరం ప్రారంభోత్సవానికి రోజులు దగ్గరపడుతున్నా పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులను భర్తీ చేయకపోతే విద్యా ప్రమాణాలు ఎలా మెరుగుపడతాయని టిపిసిసి నేత వై నరోత్తం ప్రశ్నించారు. శనివారం పట్టణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నరోత్తం మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉర్దూ, తెలుగు మీడియం పాఠశాలల్లో సుమారుగా 3వందల ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, 1250 మంది ఉపాధ్యాయుల పని చేయాల్సి ఉండగా 3వంల మంది ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకుండా బడిబాట కార్యక్రమం నిర్వహిస్తే ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. పాఠశాలల్లో స్వీపర్లు, అటెండర్‌లు అసలే లేరని, పాఠశాలల్ల మరుగుదొడ్ల సౌకర్యాలు సక్రమంగా లేవని విచారం వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం వండేందుకు వంట గదులు లేవని విచారం వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం వంటకారులకు సక్రమంగా బిల్లులు అందడేం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. విద్

వీనులవిందు, కనులకింపు రాగరమ్య వసంతరాగాలు నృత్యగాన సమ్మేళనం

రవీంద్రభారతి, జూన్ 10 ప్రభాతవార్త : కళలు ఎల్లవేళలా లోకహితాన్ని, కళ్యాణాన్ని, తారతమ్యం, కుల మత ప్రాంతీయ భాషా బేధాలులేని విశ్వాన్ని కోరుకుంటాయన్న ప్రఖ్యాత హస్యబ్రహ్మ డా. శంకర నారాయణ కళాకారులందరూ ఆ ఆశయానికి, ఆదర్శానికి అనుగుణంగా ముందుకు బాధ్యతాయుతంగా సాగాలని, కళలులేని ప్రపంచం కళాహీనమని, అంధకారబంధురమేనని అభిప్రాయపడ్డారు. ప్రముఖ సాంస్కృతిక, సామాజిక సేవాసంస్థ శ్రీరాగరమ్య సంస్థ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో మావిచిగురుల మాటున కోయిలమ్మ గొంతు సవరించుకున్న వేళ గానామృతాన్ని బ్రోలుతూ కుహులమ్మ సుస్వరాల రాగాలతో రాగమయమ్మ వసంత వయ్యారాలు ఒలికించ వసంతాల శోభను గుభాళింపజేసి విరజల్లిని చిన్నారి కళాకారుల సంగీతాలాపన, నాట్యమయూరాల నృత్యాలతో విచ్చేసిన అశేష ప్రేక్షక మహాశయులను వసంత రాగాలు నృత్యగాన సమ్మేళనంలో అద్భుతంగా అలరించి మంత్రముగ్ధులను, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డా. శంకరనారాయణ, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు రమ్య, జ్యోతి పూజారి, సూర్యకళ, సరితకృష్ణ తదితర అతిథులతో కలిసి ఈనాటి నృత్య, గాన సమ్మేళనం ప్రదర్శనల్లో పాల్గొన్న కళాకారులను, నృత్య సంగీత గురువులు శిరీషదేవి, మాధురి, సౌమ్య, లక్ష్మి, అపర్ణ, భరణిలను ఘనంగా సన్మానించి జ్ఞాపిక, ప్రశంసాపత్రాన్ని అందజేసి శుభాశీస్సులు, అభినందనలు అందజేశారు.

క్యూ నెట్ కంపెనీ మోసపూరిత కార్యకలాపాలను నిషేదించాలి

క్యూ నెట్ బాధితులకు న్యాయ సలహాలు ఇస్తున్న సోలోమన్‌రాజు, సుధాకర్ తదితరులు

సైఫాబాద్, జూన్ 10 ప్రభాతవార్త: నిరుద్యోగులను మోసగించే ఉద్దేశ్యంతో క్యూ నెట్ కంపెనీ మోసపూరిత కార్యకలాపాలను నిషేదించి దాని యాజమాన్యంపై కఠినంగా చర్యలు తీసుకుని తాము పెట్టిన పెట్టుబడులను వాపస్ ఇప్పించి న్యాయం చేయాలని కోరుతూ రాష్ట్రంలోని క్యూ నెట్ బాధితులు హైదరాబాద్‌లోని సిటి సివిల్ కోర్టును ఆశ్రయిస్తున్నారని క్యూ నెట్ బాధితుల జెఏసి కన్వీనర్, ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ చెప్పారు. ఈ మేరకు శనివారం ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ప్రముఖ న్యాయవాది డా.సాలోమన్‌రాజు, న్యాయవాదుల బృందం క్యూ నెట్ బాధితులకు ఉచిత న్యాయ సలహా అందించారు. సుధాకర్ నేతృత్వంలో 300 మంది క్యూ నెట్ బాధితులు న్యాయం కోసం కోర్టుకు వెళ్ళాలని నిర్ణయించారు. వారు తమ పిటిషన్లను సోలోమన్‌రాజుకు అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ కోట్లాది రూపాయల క్యూ నెట్ భారీ కుంభకోణం కేసులో హైదరాబాద్ సిసిఎస్ పోలీసులు వేగంగా స్పందించి విచారణ జరిపి క్యూ నెట్ అధికారులను అరెస్టు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మాథ్యూ, సుందర్‌జేమ్స్, ఎం.వేణు, ఆప్ నేతలు జావీద్, షరీఫ్, ఎండి మజీద్ తదితరులు పాల్గొన్నారు.

కేసిఆర్ పథకాలు దేశంలోనే ఆదర్శం : లాస్య

కంటోన్మెంట్,జూన్ 10 ప్రభాతవార్త: వికలాంగుల సంక్షేమం ముఖ్య మంత్రి కేసిఆర్ మరింత భరోసా కల్పిస్తూ ఆసరా పింఛన్ (డిజెబుల్) పెన్షన్ మరో వెయ్యి పెంచడం సంతోషంగా ఉందని దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతురు, మాజీ కార్పోరేటర్ లాస్య నందిత, నివేదితలు తెలిపారు. వికలాంగులకు ఉన్నత స్థానం కల్పిస్తూ మరో వెయ్యి రూపాయలు పెంచేందుకు తీర్మానించినందుకు ఎసంతోషం వ్యక్తం చేస్తూ శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దివ్యాంగులు, బిఆర్ఎస్ నేతలతో కలిసి సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలు దేశంలో ఎక్కడా లేని విధంగా అమలౌతున్నాయన్నారు. అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేసి వారికి భరోసా కల్పిఎస్తున్నారన్నారు. ఈ కార్య క్రమంలో బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, మాజీ కో-అప్షన్ సభ్యుడు నర్సింహ్మ ముదిరాజ్, బిఆర్ఎస్ నాయకులు పనస సంతోష్, తేజ్‌పాల్, సదానంద్ గౌడ్, పిట్ల నాగేశ్, కిరణ్, బత్తుల నారాయణ, భాస్కర్ ముదిరాజ్,రాజయ్య, సంతోష్ గౌడ్, ఉమా శంకర్, నాగినేని సరిత, నీరజ్, దుబ్బాక కిషన్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.

సిఎం కేసిఆర్‌కు పాలాభిషేకం చేస్తున్న బిఆర్ఎస్ నేతలు లాస్య నందిత, టీ.ఎన్,నర్సింహ్మ ముదిరాజ్,తేజ్‌పాల్ తదితరులు

తెలంగాణ విసిఇఫ నూతన కార్యవర్గం

చార్మినార్, జూన్ 10 ప్రభాతవార్త : విజువల్ ఛాజెంజెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (రిజిష్టర్ నెంబర్ 569/2014) తెలంగాణ నూతన కార్యవర్గాన్ని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. హైదరాబాద్ పాతబస్తీ దారుఫిఫాలోని ప్రభుత్వ అంధుల పాఠశాలలో శనివారం జరగిన సమావేశంలో అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి.విజువల్ ఛాలెంజెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా కలికోట శ్రీనివాస్, అసోసియేట్ ప్రెశిడెంట్లుగా వై.శ్రీనివాస్,టి.వెంకటేష్,ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ షరీఫ్,కోశాధికారిగా పెండ్యాల శ్రీనివాస్,ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎస్.గోవింద,ఉపాధ్యక్షులుగా ఎ.నవీన్ కుమార్,వై.తిరుపతయ్య, మహ్మద్ షరీఫ్,బి.మురళీ,మహిళా ఉపాధ్యక్షురాలిగా వై.కోటీశ్వర,సంయుక్త కార్యదర్శిగా సి.వెంకటయ్య,ఎం.చంద్రశేఖర్,వి.మాధవులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహ్మద షరీప్ తెలిపారు.కొత్తగా ఎన్నుకున్న నూతన కార్యవర్గం నాలుగు సంవత్సరాలు పాటు కొనసాగుతుందని, రాష్ట్రంలోని అన్ని జిల్లాలు నుంచి అంధులు ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అమరుడు కట్టెలమండి కృష్ణకాంత్ త్యాగధనుడు

కంటోన్మెంట్ అసెంబ్లీ ఇంచార్జి, మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇంచార్జి మర్రి రాజశేఖరరెడ్డి

కట్టెలమండీ శ్రీకాంత్ జయంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్న బిఆర్ఎస్ కంటోన్మెంట్ అసెంబ్లీ,మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇంచార్జి మర్రి

బేగంపేట జూన్ 10,ప్రభాతవార్త : తెలంగాణా మలిదశ ఉద్యమ విద్యార్థి అమరవీరుడు,తెలంగాణా ముద్దుబిడ్డ కట్టెలమండీ క్రిష్ణకాంత్ త్యాగధనుడు అని, కంటోన్మెంట్ అసెంబ్లీ మరియూ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంచార్జి మర్రి రాజశేఖరరెడ్డి అన్నారు.క్రిష్ణకాంత్ 27వ జయంతి సందర్భంగా రసూల్‌పురా లోని క్రిష్ణకాంత్ విగ్రహం వద్ద శనివారం నిర్వహించిన జయంతి కార్యక్రమంలో మర్రి రాజశేఖరరెడ్డి ,కార్పోరేషన్ ఛైర్మన్లు మన్నె క్రిషాంక్,గజ్జెల నాగేష్,దివంగత ఎమ్మెల్యే సాయన్న కుమార్తెలు లాస్యనందిత,నివేదితలు బోర్డు మాజీ సభ్యులు ప్రభాకర్,బోయిన్ పల్లి మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ టీఎన్ శ్రీనివాస్,ప్రభుగుప్తా,ముప్పిడి మధుకర్,నాగినీడి సరిత, నయూమ్,సదానంద్, నాగరాజ్,సోమయ్య,ప్రవీణ్ యాదవ్,తదితరులు క్రిష్ణకాంత్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణకాంత్ సోదరులు చంద్రకాంత్,రవికాంత్‌లు పాల్గొని పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

రాఘవేంద్రనగర్‌లో అభివృద్ధి పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్

పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతిసాయిజన్ శేఖర్

నాచారం, జూన్ 10 ప్రభాతవార్త: అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే తగిన చర్యలు తీసుకుంటామని నాచారం కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ పేర్కొన్నారు. స్థానికుల ఫిర్యాదుతో రాఘవేంద్రనగర్‌లో జరుగుతున్న వర్షపునీరు నిలువకుండా ఉండేందుకు చేపట్టిన పైపులైన్ పనులను కార్పోరేటర్ శాంతిసాయిజన్ శేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ వర్షపు నీటి పైపులైన్ కోసం ఏర్పాటు చేసిన పైపులైన్‌లో కొందరు అక్రమంగా డ్రైనేజీ కనెక్షన్లను కలుపుకున్నారని తమకు ఫిర్యాదులు వచ్చాయని ఈ విషయంపై ఉన్నతాధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్, ముత్యం రెడ్డి, చంద్రశేఖర్, కట్టబుచ్చన్న గౌడ్, రఫిక్, లక్ష్మణ్, శేఖర్ యాదవ్, శ్రీధర్, వర్క్‌ఇన్స్ పెక్టర్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర కురుమ విద్యార్థి హాస్టల్ ట్రస్ట్ బోర్డు చైర్మన్ యెగ్గెమల్లేశం కురుమ

బేగంబజార్,జూన్ 10 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర కురుమ విద్యార్థి హాస్టల్ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ యెగ్గెమల్లేశం కురుమ,కార్యదర్శిగా కెందాల శ్రీనివాసులు కురుమలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.యెగ్గె మల్లేశం మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.కురుమ విద్యార్థి హాస్టల్ ట్రస్ట్ బోర్డు సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.నాపై నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంఘం మరింత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారిగా కె.నరసింహా,కెండాల్య శ్రీనివాసులు,బండారు నారాయణ,కట్ట మల్లేశం, రేవల్లే ప్రకాష్,వస్సరి శంకర్,గొంగళ్ల స్వామి,మిరియాల అశోక్‌కుమార్,రామారి మల్లేశం, కొంగండ విమాల్,రెక్కల కొండలరాజు,కంచర్ల విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో కార్పొరేటర్ దంపతుల ప్రత్యేకపూజలు

పూజలో పాల్గొన్న దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్, జూన్ 10,ప్రభాతవార్త : గోల్నాక డివిజన్‌లోని అన్నపూర్ణనగర్ సాయిబాబా దేవాలయంలో మొదటి వార్షికోత్సవం సందర్భంగా స్థానిక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలందనినీ ఆయురారోగ్యాలతో సంతోషంగా చూడాలని భగవంతున్ని ప్రార్థించి నట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు కార్పొరేటర్ దంపతులను సన్మానించారు. ఈకార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ ఎట్టయ్య, అధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్, నాగరాజుగౌడ్, వరికుప్పల నరసింహా, రామస్వామి, నరేందర్, సుధాకర్,కృష్ణ అరవింద్, గణేష్,మహేష్ ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా "గ్రేటర్ హైదరాబాద్ ట్రంపెట్ ఫెస్టివల్ 2023"

నెక్లెస్‌రోడ్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవులు

హైదరాబాద్, జూన్ 10,ప్రభాతవార్త: యోసుక్రీస్తు రెండోరాకడకుముందు ట్రంపెట్ ఫెస్టివల్ లాంటి ఉత్సవాలు జరగడం దేవుని నామానికి మహిమ కలగడంతోపాటు ,ప్రజలకు ఆశీర్వాదం ఉంటుందని సిఎస్ఐ మెదక్ డియోసిస్ బిషప్ రైట్ రెవరెండ్ కె.పద్మారావు అన్నారు. ఈమేరకు శనివారం హైదరాబాద్ ట్రంపెల్ ఫెస్టివల్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నెక్లెస్‌రోడ్‌లోని పీపుల్స్ ప్లాజా వద్ద నిర్వహించిన గ్రేటర్ హైదరాబాద్ ట్రంఫెల్ ఫెస్టివల్ 2023 ర్యాలీలో ఆయన ముఖ్యతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా ఏసుక్రీస్తు రెండోరాకడకు సంబంధించిన బైబిల్ వ్యాక్యాన్ని బోధించారు. ట్రంపెట్ ఫెస్టివల్ ఫెలోషిప్ అధ్యక్షులు సెల్విన్‌రాజు మాట్లాడుతూ ..రెండోరాకడకు సంబంధించిన ప్రత్యేకతను తెలిపారు. అనంతరం పీపుల్స్‌ప్లాజా నుంచి జలవిహార్ వరకు ర్యాలీ నిర్వహించగా క్రైస్తవ భక్తిగీతాలతోపాటు బూరధ్వని చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఇండిపెండెంట్ బిషప్ విల్సన్‌సింఘం, ట్విన్‌సిటీస్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పిఎన్‌కుమార్, ట్రంఫెట్ ఫెస్టివల్ ఫెలోషిప్ ప్రధాన కార్యదర్శి సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సాయిబాబా ఆలయ ప్రథమ వార్షికోత్సవం

ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న కాలేరు వెంకటేష్

హైదరాబాద్, జూన్ 10 ప్రభాతవార్త: అంబర్‌పేట నియోజకవర్గంలోని గోల్నాక డివిజన్‌లోగల అన్నపూర్ణనగర్‌లోని సాయిబాబా ఆలయం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు శనివారం భక్తి శ్రద్దలతో ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పాల్గొని సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సాయిబాబాను దర్శించుకున్నారు. ఆలయం పాలక మండలి ఛైర్మన్ బి.ఎట్టయ్య, అధ్యక్షుడు నర్సింగ్‌ముదిరాజ్, వైస్-ప్రెసిడెంట్ నాగరాజ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి వి.నర్సింహా, సంయుక్త కార్యదర్శులు కె.క్రిష్ణయ్య, బి.మల్లికార్జున్, కోశాధికారి జి.రామస్వామి, కె.సుధాకర్, నరేందర్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 2434 కేసుల రాజీ

హయత్‌నగర్, జూన్ 10 ప్రభాతవార్త: రాజీ మార్గం రాజమార్గమని.. రెండు వర్గాలు రాజీ కుదుర్చుకోవడం ద్వారా కేసుల పరిష్కారం త్వరగా పూర్తవుతుందని హయత్‌నగర్‌లోనఇ 14వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ సల్మా ఫాతిమ, 7వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి సంకేత్ మిత్ర అన్నారు. హయత్‌నగర్ మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో హయత్‌నగర్‌లోని 14వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్, 7వ అదనపు కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా హయత్‌నగర్, వనస్థలిపురం, అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్ల పరిధిలోని 2434 సివిల్, క్రిమినల్ కేసులకు సంబంధించి రాజీ కుదిర్చారు. కార్యక్రమంలో మార్నింగ్ కోర్టు మెజిస్ట్రేట్ సుజాత, అదనపు ప్రభుత్వ న్యాయవాది నూతన్, బెంచ్‌మెంబర్స్ కోటేశ్వరరావు, శ్రీనివాస్‌రెడ్డి, రామ్మోహన్, సత్యనారాయణ, హయత్‌నగర్, వనస్థలిపురం, అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్ల ఇన్స్‌స్పెక్టర్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. లోక్ అదాలత్‌కు వచ్చిన వారికి భోజన సదుపాయం కల్పించారు.

పేదలకు ఉచిత వైద్య శిబిరం

యూసుఫ్‌గూడ, జూన్ 10, ప్రభాతవార్త : బోరబండ నాట్కో హైస్కూల్‌లో ఈనెల 11 ఆదివారం కీర్తిరెడ్డి ఫౌండేషన్, రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో పేదలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ కీర్తిరెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు బోరబండ పెద్దమ్మ నగర్‌లోని నాట్కో ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించే ఈ ఉచిత శిబిరంలో షుగర్, కంటి పరిక్షలు, గైనకాలజీ , ఈసిజీ, బిపి, తదితర వాటికి ఉచితంగా పరిక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. దీనికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నల్ తమిల్‌సై, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజేపి అధ్యక్షులు గౌతమ్‌రావు, పాల్గొంటారని తెలిపారు.

విద్యార్థినికి కురుమ సంఘం తరపున ఆర్థిక సహాయం

అఫ్జల్‌గంజ్, జూన్ 10ప్రభాతవార్త: ఇంటర్ మీడియట్ విద్యనంఅభ్యసిస్తున్న కురుమ విద్యార్థినికి తెలంగాణ కురుమ సంఘం తరపున ఆర్థిక సహాయాన్ని అందచేశారు.ఈమేరకు సికింద్రాబాద్ ప్రాంతానికి చెందిన చిలుకూరి సునీల్,ప్రేమలత ఇటివల మరణించారు.వారి కుమార్తె జాస్నవి ఇంటర్ సెకండియర్ విద్యను అభ్యసిస్తుంది. వెంటనే రాష్ట్ర కురుమ సంఘం స్పందించి ఆమె రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు,ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం, కమిటి ప్రతినిధులతో కలిసి 25వేల ఆర్థిక సహాయాన్ని అందచేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కురుమ విద్యార్థి హాస్టల్ ట్రస్ట్ బోర్డు సభ్యులు,కొలువుల నర్సింహ్మా, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఉచితంగా విద్యను అందించడం సంతోషం

బిఆర్ఎస్ ముహికా ప్రతినిధులతో జి.జి.వై.ఎఫ్ చైర్మన్,బిఆర్ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్‌యాదవ్

బేగంబజార్, జూన్ 10 ప్రభాతవార్త: గడ్డం గంగాధర్ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచితంగా విద్యాను అందించడం సంతోషదాయకమని గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ అధ్యక్షురాలు శీలం సర్వసతి అన్నారు.ఈమేరకు శనివారం గౌలిగూడలోని జి.జి.వై.ఎఫ్ కార్యాలయాన్ని మహిళా ప్రతినిధులతో కలిసి సందర్శించారు. ఉచిత విద్యపై మహిళా సదస్సును నిర్వహించారు. నియోజకవర్గంలోని మహిళా సంఘాల గ్రూప్ లీడర్స్,ఆశవర్క్స్, అంగన్‌వాడి,టిచర్స్,మహిళా మండలి నాయకురాళ్లతో వారి సూచనలు, సలహాలు తీసుకున్నారు.ఈసందర్భంగా గడ్డం గంగాధర్ ఫౌండేషన్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ గోషామహల్ నియోజకవర్గంలోని నిరుపేదల కు ఉచితంగా ఇంటర్, డిగ్రీ,పిజిలో ఉచితంగా విద్యను అందించడం జరుగుతుందన్నారు. నిరుపేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకురాలు పాల్గొన్నారు.

మీర్‌పేట్‌లో చెరువుల పరిరక్షణ సమితి ఆవిర్భావ దినోత్సవం

సరూర్‌నగర్, జూన్ 10 ప్రభాతవార్త: ప్రజా ఉద్యమాల ద్వారా దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించవచ్చని అక్షరాల నిరూపించిన మీర్‌పేట్ చెరువుల పరిరక్షణ సమితి ఐదవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. డ్రైనేజీ నీరు కలవడంతో దుర్గంధపూరితంగా మారి వేలాది మంది కాలనీవాసులకు నరకాన్ని తలపించిన స్థానిక మీర్‌పేట్ మంత్రాల చెరువు, పెద్ద చెరువు, జిల్లెలగూడ సంద చెరువుల ప్రక్షాళన కోసం ముఖ్యంగా ప్రత్యేక డ్రైనేజీ ట్రంక్ లైన్ కోసం ప్రజా ఉద్యమం చేపట్టిన ఘనత చెరువుల పరిరక్షణ సమితికి ఉంది. అయితే శనివారం చెరువుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జెండా ఎగుర వేసి ప్రతినిధులు ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సమితి సమన్వయకర్త మాద్గుల అరవిందశర్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తీగల కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు

సరూర్‌నగర్, జూన్ 10 ప్రభాతవార్త: మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే, నగర మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. దాదాపు నాలుగు దశాబ్ధాలకు పైగా రాజకీయాల్లో ఉంటూ హుడా ఛైర్మన్‌గా, హైదరాబాద్ నగర మేయర్‌గా, ఎమ్మెల్యేగా పదవులు నిర్వహించిన తీగల జన్మదినాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తెలంగాణ మలిదశ ఉద్యమకారులు ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని పలువురు తిరుమలహిల్స్‌లోని ఆయన నివాసానికి అదే విధంగా మీర్‌పేట్ మేడిబౌలిలోని టికెఆర్ ఇంజనీరింగ్ కాలేజీకి తరలివచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం నుండే కాకుండా నగరంలోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన పలువురు తీగలకు పుష్పగుచ్చాలనిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. టికెఆర్ ఎడు ్యకేషనల్ సొసైటీ వ్యవస్థాపక ఛైర్మన్ అయిన తీగల జన్మదినాన్ని కాలేజీలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా

కేకు కట్ చేస్తున్న తీగల కృష్ణారెడ్డి

సెక్రటరీ తీగల హరినాథ్‌రెడ్డి, ట్రెజరర్ తీగల అమర్‌నాథ్‌రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గడ్డమీది లక్ష్మీ నర్సింహారెడ్డితో పాటు పలువురు ప్రిన్సిపాళ్లు, హెచ్‌ఓడిలు, లెక్చరర్లు, సిబ్బంది తీగలకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

58, 59 జీవోలతో పేద ప్రజలకు అన్యాయం: బిజెపి

ఎల్‌బినగర్ చౌరస్తాలో ధర్నా నిర్వహిస్తున్న సామ, బిజేపి శ్రేణులు

మన్సూరాబాద్, జూన్ 10 ప్రభాతవార్త: 58,59 జీవోలతో ప్రభుత్వం రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేస్తుందని, ఈ జీవోలతో పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తుందని రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజేపి అధ్యక్షుడు సామ రంగారెడ్డి విమర్శించారు. 58, 59 జీవోల పట్ల ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఎల్‌బినగర్ చౌరస్తాలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సామ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమానికి తూట్లు పొడుస్తూ జీవో ల పేరుతో కాలయాపన ఒక ప్రక్క చేస్తూనే మరో ప్రక్క దశాబ్ది ఉత్సవాల పేరిట కోట్లాది రూపాయిల ప్రజాధనం ఖర్చుచేయడం సిగ్గుచేటన్నారు. ఈ జీవోలో సబ్జి పొందే ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే ఎందుకు చొరవ చూపడం లేదని ప్రశ్నించారు. 120 గజాల వరకు పేద ప్రజలకు ఉచితంగా క్రమబద్దీకరిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు 50 జీవో క్రింద డబ్బులు ఎందుకు వసూలు చేస్తుందని దీనికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమాదానం చేప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ప్రభుత్వం మోసపూరిత ప్రభుత్వమని, ఎవ్వరూ భయపడకుండా ఉండాలని ఆయన భరోసా ఇచ్చారు. ఎల్‌బినగర్‌లో ఎన్నో ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతున్నా అధికారులు ఎందుకు మౌనం పాటిస్తున్నారని ప్రశ్నించారు. బిజేపి పాలనలో పేద ప్రజల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గసభ్యులు కళ్లెం రవీందర్‌రెడ్డి, కన్వీనర్ కొత్తా రవీందర్‌గౌడ్, కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, రంగా నర్సింహగుప్తా, జీవన్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, లచ్చిరెడ్డి, చింతల అరుణసురేందర్‌యాదవ్, పవన్‌కుమార్, ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి,కటకం నర్సింహారావు, కృష్ణవేణి,గీతారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత హెల్త్ క్యాంప్‌లో పాల్గొన్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

విజయవంతంగా ఉచిత హెల్త్ క్యాంప్

హైదరాబాద్, జూన్ 10 ప్రభాతవార్త: హిమాయత్‌నగర్‌లోని వెంకటేశ్వర కమ్యూనిటి హాల్‌లో శనివారం కామినేని హాస్పటల్, డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ ఆధ్వర్యంలో 'ఉచిత హెల్త్ క్యాంప్' విజయవంతంగా కొనసాగింది. పలు బస్తీలకు చెందిన ప్రజలు ఈ క్యాంప్‌లో పాల్గొని బిపి, ఘగర్, కంటి పరీక్షతోపాటు, గుండె, కిడ్నిలు, చర్మం తదితర పరీక్షలు చేయించుకున్నారు. ఈ క్యాంప్‌ను మహాలక్ష్మీరామన్‌గౌడ్ ప్రారంభించారు. డాక్టర్లు రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేసి, సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టరు దుర్గాప్రసాద్, బిజెపి నాయకులు రామన్‌గౌడ్, మహేష్, మల్లేష్, సాయి, హితేష్ పాల్గొన్నారు.

అఫ్జల్‌గంజ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమం

బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

చార్మినార్,జూన్ 10 ప్రభాతవార్త : పాతబస్తీ పురానాపూల్‌లో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల అఫ్జల

మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జ్ శివరంజిని

రాజీ మార్గమే రాజమార్గం

-జూనియర్ సివిల్ జడ్జి శివరంజిని

హుస్నాబాద్ రూరల్, జూన్ 10, ప్రభాతవార్త : రాజీ మార్గమే రాజ మార్గం అని హుస్నాబాద్ కోర్టు జూనియర్ సివిల్‌జడ్జ్ శివరంజిని అన్నారు. శనివారం పట్టణంలోని కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు.ఈ సందర్భంగా కక్షిదారులతో మాట్లాడుతూ సంవత్సరానికి నాలుగు సార్లు నిర్వహించే ఈ లోక్ అదాలత్‌లలో ఇరు వర్గాలు రాజీ చేసుకోదగిన సివిల్ కేసులను మాత్రమే రాజీమార్గం ద్వార పరిష్కరించుకోవాలని సూచించారు. భూతగాదాలు,భార్యభర్తల పంచాయతీలు ,డ్రంక్ అండ్ డ్రైవ్ లాంటి సివిల్ కేసులను ఈ కార్యక్రమంలో పరిష్కరించుకోవచ్చని,క్రిమినల్ కేసుల పరిష్కారానికి వేరేమార్గం ఉంటుందన్నారు. అందువల్లే కేసులు వాయిదా పడుతూ సంవత్సరాలు గడుస్తాయన్నారు.మధ్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడ్డవారు కోర్టులో జరిమానాలు కట్టి బయటపడ్డామని అనుకుని మళ్లీ అలాంటి కార్యక్రమాలు చేయకూడదన్నారు.మధ్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగితే వారి కుటుంబాలకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని గుర్తుంచుకోవాలన్నారు. ముఖ్యంగా గెట్టు, భూముల పంచాయతీ కేసులు కుటుంబ సభ్యులు,పెద్ద మనుషుల మధ్యనే కూర్చుని పరిష్కరించుకుంటేనే మంచిదన్నారు.

ఆర్ అండ్ బి సబ్ డివిజన్ కార్యాలయం ప్రారంభం

ఆర్‌అండ్‌బి కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి, గడా అధికారి

జగదేవ్‌పూర్, జూన్ 10 (ప్రభాతవార్త): మండల కేంద్రంలో శనివారం ఆర్ అండ్ బి సబ్ డివిజన్ కార్యాలయాన్ని శనివారం ఎంపిపి బాలేషంగౌడ్ గడా అధికారి ముత్యంరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఆర్‌అండ్‌బి సేవలను విస్తృతపరిచేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్ణయంతో ఈ రోజు ఆర్‌అండ్‌బి సబ్ డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగిందని, దీనివల్ల ఆర్ అండ్ బి అధికారులు అందుబాటులో ఉండి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ఇంద్రసేనా రెడ్డి, ఆర్ అండ్ బి డీఈ వెంకటేష్, ఎస్ఈ బాలప్రకాష్, ఏఈ ధన్‌రాజ్, ఎంపిడిఓ శ్రీనివాస్‌వర్మ, ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు కారింగుల కిరణ్ గౌడ్, ఉపసర్పంచ్ బింగి మల్లేశం, స్థానిక సర్పంచ్ కొత్త లక్ష్మి శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, పీర్లపల్లి సర్పంచ్ యాదవరెడ్డి, నాచారం ఆలయ డైరెక్టర్ బుద్ద నాగరాజు పాల్గొన్నారు.

గజ్వేల్ అభివృద్ధిలో ఆర్ అండ్ బిది ముఖ్య భూమిక

ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

బాలప్రసాద్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్సీ, ఎఫ్‌డిసి చైర్మన్

గజ్వేల్ టౌన్, జూన్ 10 (ప్రభాతవార్త): గజ్వేల్ అభివృద్ధిలో రహదారులు, భవనముల శాఖ ముఖ్య భూమిక పోషించిందని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలోని ఐటిసి కార్యాలయంలో రోడ్లు, భవనాల డివిజన్ శాఖ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్‌లో ఆర్‌అండ్‌బి సేవలు అభినందనీయమన్నారు. పట్టణంలోని రోడ్ల సుందరీకరణలో ఆర్‌అండ్‌బి అధికారుల చొరవ గొప్పదని పేర్కొన్నారు. అనంతరం కార్యనిర్వాహక ఇంజనీర్‌గా బాధ్యతలు చేపట్టిన బాల ప్రసాద్‌ను పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గడా ప్రత్యేకాధికారి ముత్యంరెడ్డి, ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, జెడ్‌పిటిసి పంగ మల్లేశం పాల్గొన్నారు.

వాడని వస్తువులకు రీసైక్లింగ్ ....!

వినియోగంలో లేని వస్తువులను రీసైక్లింగ్ కార్యక్రమ ఉద్దేశాన్ని వివరిస్తున్న మున్సి పల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

హుస్నాబాద్ టౌన్, జూన్ 10, ప్రభాతవార్త : వాడి వదిలేసిన లేదా వినియోగించకుండా అలాగే వదిలేసిన వస్తువులను రీసైకిలింగ్ చేసి వినియోగంలోకి తీసుకువచ్చేలా చూస్తామని హుస్నాబాద్ మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. సోమవారం హుస్నాబాద్ పట్టణంలోని2, 15వ వార్డులో ఆర్‌ఆర్‌ఆర్ కేంద్రాన్ని పరిశీలించారు.వినియోగంలో లేని పాలచెప్పులు, షూస్‌లు, పాతబట్టలు, ప్లాస్టిక్‌వస్తువులు, పాతపుస్తకాలు, తదితర వస్తువులను సేకరించి వినియోగంలోకి తీసుకురావడం జరుగుతుందని వివరించారు. కార్యక్రమాలు ఇప్పటినుండి జూన్ ఐదు వరకు నిర్వహించడం జరుగుతుందని ఆకుల రజిత వివరించారు.కార్యక్రమంలో వైస్ చైర్మెన్ అయిలేని అనిత్‌శ్రీనివాస్‌రెడ్డి,మున్సి పల్ కమిషనర్ సుంకె రాజమల్లయ్య, కౌన్సిలర్లు కొంకటి నళినిరవి,బోజు రమాదేవి రవిందర్,కోఆప్షన్ సభ్యులు అయిలేని శంకర్‌రెడ్డి,అయూబ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ పట్టణంలో జిఎస్‌టి అధికారుల తనిఖీలు

-ముందస్తు సమాచారంతో వ్యాపార సముదాయాలు బంద్

గజ్వేల్, జూన్ 10 (ప్రభాతవార్త): గజ్వేల్ పట్టణంలో జీరో దందా మరోసారి రుజువైంది. శనివారం పట్టణంలో జిఎస్‌టి అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారని ముందస్తు సమాచారం తెలియడంతో పట్టణంలోని రహదారుల వెంబడి ఉన్న వ్యాపార సంస్థలు పూర్తిగా బంద్ పాటించారు. సామాన్య ప్రజలపై జిఎస్‌టి పేరున వసూలు చేస్తూ వ్యాపారస్తులు లాభాలు గడిస్తున్నారు. వ్యాపారస్తులు మాత్రం జిఎస్‌టిలు కట్టడం లేదని జిఎస్‌టి అధికారుల తనిఖీల వల్ల రుజువైంది. పట్టణంలో దుకాణ సముదాయాల బంద్‌తో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారిపోయాయి.

గజ్వేల్‌లో బంద్ ఉన్న దుకాణ సముదాయాలు

ప్రగతి పథంలో హుస్నాబాద్ నియోజకవర్గం:ఎమ్మెల్యే

హుస్నాబాద్, జూన్ 10, ప్రభాతవార్త

హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నిలిపిన ఘనత సిఎం కేసీఆర్‌దేనని ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు.శనివారం దశాబ్ది వేడుకల్లో భాగంగా హుస్నాబాద్‌లోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సుపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థ గ్రామస్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధించుకున్న తర్వాత సిఎం కేసీఆర్ ఆధ్వర్యంలో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. జిల్లాల పునర్విభజనతో పాలన వ్యవస్థ ప్రజలకు చేరువైందన్నారు. హుస్నాబాద్‌లో ఇంటిగ్రేటెడ్ కార్యాలయం నిర్మాణంతో ప్రభుత్వ విభాగాలన్ని ఒకే ఆవరణలోకి వస్తుండడంతో ప్రజల సమయం వృదా కాకుండా సత్వరం వారి సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ఇప్పటికే హుస్నాబాద్ నియోజకవర్గంలో అన్ని రంగాల్లో 7 వేల కోట్ల సంక్షేమ, అభివృద్ధి పథకాలతో ముందుకు సాగుతోందన్నారు. కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మెన్ రాయిరెడ్డి రాజారెడ్డి, ఎంపిపి లకావత్ మానససుభాష్,మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న,వైస్ చైర్మెన్ అయిలేని అనిత్‌శ్రీనివాస్‌రెడ్డి,ఏఎమ్‌సి చైర్మెన్ ఎడబోయిన రజినితిరుపతిరెడ్డి,అక్కన్నపేట ఎంపిపి మాలోతు లక్ష్మిబీలునాయక్,జడ్పిటిసి భూక్యమంగ శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

ప్రజల అభిప్రాయం మేరకే అక్కన్నపేట మండలం..

ప్రజల అభిప్రాయం మేరకే అక్కన్నపేటను మండల కేంద్రంగా ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అన్నారు. శనివారం దశాబ్ది వేడుకల్లో భాగంగా అక్కన్నపేటలో నిర్వహించిన సుపరిపాలన దినోత్సవ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పరిపాలన పార దర్శకతంగా ఉండేందుకు, ప్రజలకు సుపరిపాలన అందించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం చేపట్టిన పరిపాలన సంస్కరణలు హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడ్డాయన్నారు. హుస్నాబాద్ నియోకవర్గంలో ప్రజల అభిప్రాయం మేరకే 32 గ్రామ పంచాయతీలతో మండలం ఏర్పాటు చేయడం జరిగిందని,కొత్తగా ఏర్పాటు చేసుకున్న ఈ మండలాన్ని అన్ని రంగాల్లో ముందుకుతీసుకెల్తున్నామన్నారు.మండలంలో పరిపాలన సౌలభ్యం కోసం తండాలను నూతన గ్రామ పంచాయతీలుగా మార్చి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నామన్నారు.ఇప్పటికే ప్రతీ గ్రామంతో పాటు తండాలకు సైతం మిషన్ భగీరథ నీళ్లు,రోడ్ల నిర్మాణం,పోలీస్ స్టేషన్ భవనం ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు.అంతే కాకుండా వ్యవసాయ మార్కెట్ కమిటి సబ్ మార్కెట్ నిరా ్మణం కొరకు అంతకపేటలో 9 ఎకరాల స్థలంతో పాటు మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ భవనం కోసం ఐదు ఎకరాల భూమిని కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, ఎంపిపి మాలోతు లక్ష్మి, జడ్పిటిసి భూక్య మంగ శ్రీనివాస్, ఏఎమ్‌సి చైర్మెన్ ఎడబోయిన తిరుపతిరెడ్డి, అక్కన్నపేట సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెసరు సాంబరాజు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేటలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేం చేస్తున్న వికలాంగులు

కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

చిన్నశంకరంపేట, జూన్ 10, ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వికలాంగులకు ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.4116 వికలాంగుల ఫించన్ అందిస్తానని తెలుపడంతో చిన్నశంకరంపేట మండల వికలాంగుల సంఘం అధ్యక్షుడు శంకర్ ఆధ్వర్యంలో వికలాంగులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో వికలాంగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కమ్మరి దేవరాజ్, చిప్ప క్రిష్ణ, దత్తు, విఠల్, భూమయ్య,శ్రీను, వికాస్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

క్షీరసాగర్‌లో...

క్షీరసాగర్‌లో సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

ములుగు, జూన్ 10 (ప్రభాతవార్త): రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు పెన్షన్ రూ.వెయ్యి పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు కెబిఆర్ ఫౌండేషన్ అధినేత కొన్యాల బాల్‌రెడ్డి తెలిపారు. శనివారం ములుగు మండలం క్షీరసాగర్ గ్రామంలో వికలాంగులతో కలిసి సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి సిఎం కెసిఆర్‌తోనే సాధ్యమవుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా వికలాంగులకు పెన్షన్ వెయ్యి పెంచి రూ.4016 రూపాయలు అందివ్వడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ నాయకులు నర్సింగరావు, వార్డు సభ్యులు, వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్, హరీష్‌రావు చిత్రపటాలకు...

కెసిఆర్, హరీష్‌రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న దివ్యాంగులు

సిద్ధిపేట రూరల్, జూన్ 10, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల పెన్షన్ రూ.3016 నుంచి రూ.4116కు పెంచుతున్నట్లు సిఎం కెసిఆర్ ప్రకటించడంతో శనివారం జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావుల చిత్ర పటాలకు వికలాంగుల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. వికలాంగుల పెన్షన్ మరో వెయ్యి పెంచడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావులకు వికలాంగులు రుణ పడి ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

బైక్ ర్యాలి నిర్వహిస్తున్న తెలంగాణ పీసీసీ ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ

రామాయంపేట బంద్‌కు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు

రామాయంపేట, జూన్ 10, ప్రభాతవార్త:

48 గంటల పట్టణ బందుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని, రామాయంపేట కేంద్రంగా కొత్త రెవెన్యూ డివిజన్ ప్రకటించేంత వరకు ప్రజాస్వామ్యబద్దంగా ఆందోళనలు చేపడుతామని తెలంగాణ పీసీసీ ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ ప్రకటించారు. ఈ మేరకు ఆయన శనివారం రామాయంపేట బందుకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ జరిగిన ర్యాలీలో పాల్గొని విలేఖరులతో మాట్లాడారు. రామాయంపేట ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు దివంగత టంగుటూరి అంజయ్యను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రిని చేసిందన్నారు. ఆయన ప్రాణిధ్యం వహించిన అసెంబ్లీ నియోజకవర్గానిన ఎత్తేసిన పాలకులు రామాయంపేటకు మరింత అన్యాయం చేశారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మిగతా ప్రాంతాలకు అర్హత లేకున్నా రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేశారని ఆరోపించారు. రామాయంపేట పట్టణ మనోభావాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న పాలకులను గద్దె దించితేనే ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయన్నారు. ప్రజలు అధికార పార్టీ నేతలను నిలదీయడానికి సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రమేష్ రెడ్డి, పోచమ్మల అశ్విని, యాదగిరి, సురేష్, నరేష్, శంకర్‌గౌడ్, నవత్‌రాజు, వైఎస్ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోవర్ధన్,చిన్నశంకరంపేట వైస్ ఎంపీపీ సత్యంగౌడ్, శేరిపల్లి ఎంపీటీసీ గోండస్వామి, రామాయంపేట కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు దాకి స్వామి, చింతల స్వామి, శివకుమార్, వెంకటేష్,బాబు, యూత్‌నాయకులు నాగేందర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

వైభవంగా అమ్మ భగవాన్ కళ్యాణం

సంగారెడ్డి మున్సిపాలిటీ, జూన్ 10, ప్రభాతవార్త: సంగారెడ్డి పట్టణంలో అమ్మ భగవాన్ సేవా సమితి ఆధ్వర్యంలో టిఎస్‌ఆర్ గార్డెన్‌లో అంగరంగ వైభవంగా లోక కళ్యాణార్థం అమ్మ భగవాన్ కళ్యాణం ఘనంగా నిర్వహించడం జరిగింది. కళ్యాణానికి జిల్లా నలుమూలల నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. ఈ కళ్యాణం సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని రైతులందరూ సుభిక్షంగా ఉండాలని ప్రార్థన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కొండాపురం జగన్, నిర్వాహకులు సత్యనారాయణ, నాగరాజు, మల్లేశం, కొండల్‌రెడ్డి, పవన్‌కుమార్, అనిల్‌కుమార్, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ పేదలకు వరం

రాష్ట్ర మహిళ కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి

నర్సాపూర్, జూన్ 10, ప్రభాతవార్త: సిఎంఆర్ఎఫ్ పథకం పేదలకు గొప్ప వరమని రాష్ట్ర మహిళ కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి అన్నారు. శనివారం నర్సాపూర్‌లోని క్యాంపు కార్యాలయంలో పలువురి అబ్దిదారులకు సిఎం ఆర్ఎఫ్ చెక్కులు ఆమెఅందజేశారు. నర్సాపూర్ పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీకిచెందిన మానెమ్మ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నందుకు ఆమె రూ. 44 వేలు, నాగులపల్లి గ్రామానికి చెందిన ఉపెందర్‌రెడ్డికి లక్షా 20 వేలు,కౌడిపల్లి మండలం తునికి గ్రామానికి చెందిన కె.స్వరూపకు 28 వేలు,వెల్మకన్నె గ్రామానికి ఎందిన జి.మహేశ్‌కుమార్ కు 60 వేలు, హత్నూర మండలంల శేర్‌ఖాన్ పల్లి గ్రామానికి చెందిన కె.శివకుమార్ కు 60 వేలు,శివ్వంపేట మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన మరొకరికి 28 వేల సిఎంఆర్ఎఫ్ చెక్కులను రాష్ట్ర మహిళ కమీషన్ చైర్ పర్స న్ సునీతారెడ్డి చేతుల మీదుగా ఈ చెక్కులను అందించడం జరిగింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఎం కెసిఆర్ పేదలకు ఎదైనా అనారోగ్యం సంబవించిన వారిని ఆదుకునేందుకు ఈ పథకం ప్రవేశ పెట్టాడని తెలిపారు. అబ్ది దారులు ఈ చెక్కులను సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాలను కాపాడు కోవాలని సూచించారు. ఈకార్యమ్రంలో రాష్ట్ర మహిళ కమీషన్ చైర్ పర్స న్‌సునీతారెడ్డి తో పాటు బిఆర్ఎస్ నాయకులు సత్యంగౌడ్, జీవన్‌రెడ్డి,తునికి మాజీ సర్పంచ్ సాయాగౌడ్, రాజెశ్, దావూద్ తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న సునీతారెడ్డి

సిఎం కెసిఆర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బట్టు అంజిరెడ్డి

సిఎం కెసిఆర్‌ను కలిసిన డిసిసిబి డైరెక్టర్ అంజిరెడ్డి

ములుగు, జూన్ 10 (ప్రభాతవార్త): మర్కుక్ మండలంలోని ఎర్రవల్లిలో గల ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు వ్యవసాయ క్షేత్రంలో శనివారం డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి సిఎం కెసిఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా బట్టు అంజిరెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధి విషయంపై సిఎం కెసిఆర్‌కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్ళు, దళిత బంధు, ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో సమస్యల గురించి సిఎం కెసిఆర్‌కు తెలియజేసినట్లు పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి సిఎం కెసిఆర్ సానుకూలంగా స్పందించినట్లు అంజిరెడ్డి తెలిపారు.

12న బహిరంగ వేలం

హుస్నాబాద్, జూన్ 10,ప్రభాతవార్త : హుస్నాబాద్ పట్టణంలోని శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ఇటీవల జరిగిన జాతర సందర్భంగా అమ్మవారికి వచ్చిన విశ్రమ బియ్యం,ఎండు కజ్జూరలు,పసుపు కొమ్ములు,పోకలు ఖర్జూరల వేలం రేపు (సోమవారం)12వ తేదీన నిర్వహివచనున్నట్లు ఆలయ ఈవో విశ్వనాధశర్మ ఒక ప్రకనలో తెలిపారు.ఈ బహిరంగ వేలంలో పాల్గొనే వారు సోమవారం ఉదయం ఆలయానికి చేరుకోవాలని పూర్తి వివరాలకు 7893100540కు సంప్రదించాలన్నారు.

పేదలకు వరం కళ్యాణలక్ష్మి పథకం

మర్కుక్, జూన్ 10 (ప్రభాతవార్త): రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి పథకం నిరుపేదలకు వరంలా మారిందని మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ పేర్కొన్నారు. శనివారం మర్కుక్ మండలకేంద్రానికి చెందిన తంగళ్ళపల్లి కావ్యకు మంజూరైన కళ్యాణలక్ష్మి చెక్కును సర్పంచ్ భాస్కర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల వివాహానికి కళ్యాణలక్ష్మి పథకం ద్వారా సిఎం కెసిఆర్ అండగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కొండపోచమ్మ ఆలయ డైరెక్టర్ మాధవరెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ సంతోష్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు అజయ్‌రెడ్డి, వార్డు సభ్యులు బాపురెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మోర్సు హనుమంతరెడ్డి, సాయిని మహేష్, శ్రీనివాస్‌రెడ్డి, సాయిరెడ్డి, పుట్ట ఆంజనేయులు, పుట్ట రవి, గోపాల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

ఉప్పల మెట్టయ్యను పరామర్శించిన ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు

గజ్వేల్, జూన్ 10 (ప్రభాతవార్త): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 15వ వార్డు కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్యను శనివారం వారి స్వగృహంలో తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్త పరామర్శించి ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్‌గుప్త మాట్లాడుతూ ఇటీవల అస్వస్థతకుగురై కోలుకున్న కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్యను పరామర్శించడానికి వచ్చినట్లు తెలిపారు. కౌన్సిలర్‌గా తన బాధ్యతలు నిర్వహిస్తూ దైవ కార్యక్రమాలలో, సేవాకార్యక్రమాలలో పాల్గొంటూ వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ మంచి రాజకీయ నాయకునిగా పేరు తెచ్చుకున్న ఉప్పల మెట్టయ్య ఆరోగ్యంగా ఉండి నిండు నూరేళ్ళు ఆనందంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, కొండపోచమ్మ దేవాలయ డైరెక్టర్ గోలి సంతోష్, నాయకులు గుడాల శేఖర్, ఆదిమూలం నారాయణ, వినయ్‌భాస్కర్, సిరిపురం సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

జల హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానం

నర్సాపూర్, జూన్ 4, ప్రభాతవార్త:

నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డులోని పెద్దచింతకుంట గ్రామ శివారులో వెలిసిన జలహనుమాన్ ఆలయంలోని శ్రీజలాంజనేయస్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు భక్తులు భక్తి శ్రద్దలతో నియమ నిష్ఠలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను పూజారి రాధాకృష్ణాశర్మ, శివ, రాజు ఆధ్వర్యంలో వేద మంత్రాల మధ్యన జలాంజనేయస్వామికి జలాబిషేకం, పంచామృతాబిషేకం, చందన లేపనం, వంటి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. మధ్యాహ్నం దాతలు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలోఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళు, ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి,హనుమానన దీక్షా గురుస్వామి పత్రాల యాదాగౌడ్ స్వామి తో పాటు హనుమాన్ దీక్షా స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేటలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేం చేస్తున్న వికలాంగులు

కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

చిన్నశంకరంపేట, జూన్ 10, ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వికలాంగులకు ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.4116 వికలాంగుల ఫించన్ అందిస్తానని తెలుపడంతో చిన్నశంకరంపేట మండల వికలాంగుల సంఘం అధ్యక్షుడు శంకర్ ఆధ్వర్యంలో వికలాంగులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో వికలాంగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కమ్మరి దేవరాజ్, చిప్ప క్రిష్ణ, దత్తు, విఠల్, భూమయ్య,శ్రీను, వికాస్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

క్షీరసాగర్‌లో...

క్షీరసాగర్‌లో సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

ములుగు, జూన్ 10 (ప్రభాతవార్త): రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు పెన్షన్ రూ.వెయ్యి పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు కెబిఆర్ ఫౌండేషన్ అధినేత కొన్యాల బాల్‌రెడ్డి తెలిపారు. శనివారం ములుగు మండలం క్షీరసాగర్ గ్రామంలో వికలాంగులతో కలిసి సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి సిఎం కెసిఆర్‌తోనే సాధ్యమవుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా వికలాంగులకు పెన్షన్ వెయ్యి పెంచి రూ.4016 రూపాయలు అందివ్వడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ నాయకులు నర్సింగరావు, వార్డు సభ్యులు, వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్, హరీష్‌రావు చిత్రపటాలకు...

గాంధీ విగ్రహంవద్ద నిరసన తెలిపి వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేత

పటాన్‌చెరువు, జూన్ 10, ప్రభాతవార్త: జిన్నారం మండలం గడ్డ పోతారం గ్రామపంచాయతీ పరిధిలోని అల్లినగరం గ్రామ కంఠం భూముల నుండి పరిశ్రమకు దారి ఇవ్వకుండా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని పంచాయతీ అధికారులు పోలీసుల సహకారంతో ధ్వంసం చేసి గ్రామస్తులపై దాడి చేసినందుకు నిరసనగా శనివారం ఉదయం గడ్డపోతారం గ్రామస్థులు ర్యాలీగా బయలుదేరి గ్రామపంచాయతీ ఎదురుగా బైఠాయించి నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. శుక్రవారం జరిగిన సంఘటన అధికారుల తీరుపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ పరిధిలో నుండి అల్లినగరం గ్రామాన్ని సపరేట్ చేసి గ్రామకంఠం భూములను కాపాడాలని, తొలగించిన అంబేద్కర్ విగ్రహాన్ని తిరిగి పునఃప్రతిష్ట చేసి న్యాయం చేయాలని గాంధీ విగ్రహానికి, పంచాయతీ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.అశోక్, బాలుగారి శ్రీనివాస్, మద్దూరు శ్రీనివాస్, నారాబోయిన శ్రీనివాస్, రాములు, మద్దూర్ పటేల్, బాలయ్య, మద్దూరి కార్తీక్, పూజారి వీరేశంగౌడ్, కడారి కృష్ణమోహన్, చిట్కుల అర్జున్, బోయిని దేవయ్య, మాదారం భాస్కర్, రాకం గోపాల్, మోరా ఆంజనేయులు, రాకమ్ రవి, రాక్యం భూపాల్, రాకం శ్రీనివాస్, మద్దూరు శ్రీనివాస్, నారాబోయిన శ్రీనివాస్, రాములు, మద్దూర్ పటేల్, బాలయ్య, మద్దూరి కార్తీక్, పూజారి వీరేశంగౌడ్, కడారి కృష్ణమోహన్, చిట్కుల అర్జున్, బోయిని దేవయ్య, మాదారం భాస్కర్, రాకం గోపాల్, మోరా ఆంజనేయులు, రాకమ్ రవి, రాక్యం భూపాల్, సుధాకర్, అశోక్, రాజు, ఎల్లయ్య, కృష్ణ, వినయ్, మహిళలు, యువజన సంఘాల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పిట్టల రవీందర్‌కు సన్మానం

పిట్టల రవీందర్‌ను సన్మానిస్తున్న పులిమామిడి రాజు

సదాశివపేట, జూన్ 10, ప్రభాతవార్త: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సంగారెడ్డిపట్టణంలోని డిఆర్‌డిఏ వెలుగు కార్యాలయాల్లో మత్స్య శాఖ ఏడి సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో 3 రోజులు నిర్వహించిన ఫిష్ ఫెస్టివల్ స్టాల్స్ ముగింపు వేడుకలకు హాజరైన మత్స్య సహకార సంఘాల ఫెడరేషన్ రాష్ట్ర చైర్మన్ పిట్టల రవీందర్‌ను ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు పులిమామిడి రాజు ఘనంగ సన్మానించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ పిట్టల రవీందర్‌ను ఫెడరేషన్ చైర్మనగా నియమించడం ఆనందగా ఉందన్నారు. రవీందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 5600 మత్స్య సొసైటీలు ఉన్నాయని, 4.75 లక్షల మంది సభ్యత్వాలు కలిగి ఉన్నారని, ఇంకా సభ్యత్వాలు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు మందుల వరలక్ష్మి, మదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాసనపల్లి నారాయణ, బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు గుండు వెంకన్న, జిల్లా నాయకులు, జిల్లా, నియోజకవర్గ, మండలాల ముదిరాజ్ మహాసభ నాయకులు పాల్గొన్నారు.

అర్హులకే ఇళ్లు పంపిణీ చేయాలి

తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన చేపడుతున్న పేదలు

పాపన్నపేట, జూన్ 10, ప్రభాతవార్త: మండల పరిధిలోని బాచారం గ్రామంలో నిర్మించిన రెండు పడకల గదుల ఇళ్లను నిజమైన అర్హులు గల పేదలకు ఇవ్వాలని బాచారం గ్రామస్థులు డిమాండ్ చేశారు. ఈ విషయమై శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి ఆందోళన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో 48 రెండు పడకల గదుల ఇళ్ల కోసం తాము గతంలో రూ.20 వేల చొప్పున చెల్లించామని తెలిపారు. ప్రస్తుతం స్థానిక నాయకులు తమకు నచ్చినవారికి, అనర్హులకు రహస్యంగా ఇళ్లు ఇచ్చే ఏర్పాట్లు చేస్తున్నారని ఆరోపించారు. గుడిసెల్లో ఉండే పేదలకు ఇవ్వకుండా డబ్బులు ఉన్నవారికి ఇళ్లు ఇచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎం నాయకులు అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మల్లేశం, గ్రామస్తులు కృష్ణ, నారాయణ, లక్ష్మయ్య, రాధ, రాములు, హేమలత తదితరులున్నారు.

హజ్ యాత్రకు వెళ్తున్న వారికి సన్మానం



హజ్ యాత్రకు వెళ్తున్న వారిని సన్మానిస్తున్న దృశ్యం

మెదక్ మున్సిపాలిటీ, జూన్ 10 ప్రభాతవార్త: మెదక్ పట్టణంలోని జిల్లా హజ్ సొసైటీ, జామా మసీదు కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి మగ్రిబ్ ప్రార్థనల అనంతరం యాత్రికులకు శిక్షణ, అభినందన, ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో మెదక్‌తో పాటు చేగుంటకు చెందిన హజ్ యాత్రికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జామా మసీదు అల్ హాజ్ ఖతీబ్ ఇమామ్ సయ్యద్ హఫీజ్ ఖాజా యోయిజుద్దీన్ మాట్లాడుతూ హజ్ విధినిర్వహణలో మర్యాదలు పాటించి వీలైనంత వరకు ఖర్చు పెట్టాలన్నారు. ఆరాధన, కారిన్యం సమయం. హజ్ నిజానికి ఆర్థిక, భౌతిక ఆరాధన. హజ్‌తో పాటు బాధ్యతలపై ప్రత్యేయ శ్రద్ధ వహించాలని, ఈ సంవత్సరం హజ్‌కు వెళ్లడానికి అల్లా ఎంపిక చేసిన హజ్ యాత్రికులు అదృష్టవంతులని అన్నారు. పట్టణ మాజీ మసీదు కమిటీ అధ్యక్షులు మహమ్మద్ అష్ఫల్ మాట్లాడుతూ పవిత్ర హజ్ కోసం వెళ్తున్న యాత్రికులకు దేశం కోసం, దేశ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేయాలన్నారు.

ఘనంగా పోచమ్మ, ముత్యాలమ్మ విగ్రహాల ప్రతిష్టా ఉత్సవాలు

నర్సాపూర్, నర్సాపూర్ రూరల్, జూన్ 10.ప్రభాతవార్త: మండల పరిధిలోని తుజాల్‌పూర్ గ్రామంలోనూతనంగా నిర్మాణం చేసిన శ్రీ పోచమ్మ, ముత్యాలమ్మ దేవతల విగ్రహాల ప్రతిష్టా ఉత్సవాలు గత రెండు రోజులుగా ఘనంగా జరిగాయి. కాగా శనివారం ఈ దేవతల విగ్రహాల ప్రతిష్టా కార్యక్రమాలకు రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి వేరువేరుగా పాల్గొని ఈ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గ్రామంలో గ్రామ దేవతల విగ్రహాలను ప్రతిష్ట చేయడం అభినందనీయమని అన్నారు. గ్రామస్తులు ఐక్యంగా ఉండి ఇటువంటి జాతర ఉత్సవాలను జరుపుకోవడం సంతోషకరమని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గాలి శ్రీరాములు అధ్వర్యంలో ఈ ప్రతిష్టా ఉత్సవాలకు హాజరైన రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డిని, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి లను శాలూవాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాలి శ్రీరాములుతో పాటు బిఆర్ఎస్ నాయకులు ఆంజనేయులు, సత్యంగౌడ్, తొంట వెంకటేష్, సూరారం నర్సింలు, జీవన్‌రెడ్డి, జలీల్, బిఆర్ఎస్ పార్టి నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ క్విజ్ పోటీలను విజయవంతం చేయాలి

టిపిసిసి సభ్యుడు కర్నె శ్రీనివాస్

రాజీవ్ గాంధీ ఆన్‌లైన్ క్విజ్ పోటీల కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న టీపీసీసీ సభ్యులు కర్నె శ్రీనివాస్

పెద్దశంకరంపేట, జూన్10 ప్రభాతవార్త: ఈ నెల 18న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాజీవ్ గాంధీ ఆన్‌లైన్ క్విజ్ పోటీల్లో యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టీపీసీసీ సభ్యులు, ప్రోటోకాల్ సెక్రటరీ కర్నె శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆన్‌లైన్ క్విజ్‌కు సంబంధించిన కరపత్రాలను మండల పరిధిలోని కొత్తపేట్, కట్టెల వెంకటాపూర్ గ్రామాలలో ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత భారతప్రధాని ఆశయాలు, విలువలను ప్రచారం చేసేందుకు ఈ క్విజ్ పోటీలను ప్రారంభించినట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో పరీక్ష రాసి ప్రతిభ కనబరిచిన అభ్యర్థులకు నియోజకవర్గానికి ఒక మహిళా టాపర్‌కి ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనం బహుమతిగా అందజేస్తామని, అదేవిధంగా మొదటి మూడుబహుమతులుగా ల్యాప్‌టప్, టాబ్లెట్, స్మార్ట్ ఫోన్ అందజేస్తామని, ప్రోత్సాహక బహుమతులుగా 10 చొప్పున ఇయర్ పాడ్‌లు, స్మార్ట్ వాచీలు, హార్డ్ డ్రైవ్‌లు, పవర్ బ్యాంక్‌లు వంటి బహుమతులు అందజేస్తామని ఆయన తెలిపారు. జూన్ 18న నిర్వహించనున్న యూత్ క్విజ్ 2023లో పాల్గొనడానికి 7661899899 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇస్తే మెసేజ్ రూపంలో ఆన్‌లైన్ లింక్ వస్తుందని జూన్ 17 సాయంత్రం లోపు తమ పేర్లను లింక్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి అంజిరెడ్డి, భానుచందర్, నాయకులు జహంగీర్, గడ్డం సాయిలు, విజయ్, సంగమేశ్వర్, సుదర్శన్, మహేందర్, అధిక సంఖ్యలో యువత పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని సన్మానిస్తున్న మేరు సంఘం సభ్యులు

ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని సన్మానించిన మేరు కులస్తులు

కొల్చారం, జూన్ 10 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన బీసీ కులస్తులకు లక్షరూపాయల ఆర్థిక సహాయాన్ని మేరు కులస్తులందరికీ అందించేలా కృషిచేయాలని కోరుతూ కొల్చారం, కౌడిపల్లి మేరు సంఘం ఆధ్వర్యంలో శనివారం మేరు కులస్తులు నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డిని కౌడిపల్లిలోని ఆయన నివాసంలో కలిసి కోరడం జరిగింది. ఈ విషయంపై ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని మేరు సంఘం కొల్చారం మండల ప్రధాన కార్యదర్శి సోమ నర్సింలు తెలిపారు. అనంతరం మేరు సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మేరు సంఘం అధ్యక్షులు లక్ష్మీనారాయణ, నాయకులు ఆనంద్, రఘుపతి, సత్యనారాయణ పాల్గొన్నారు.

జైన దేవాలయంలో ఎమ్మెల్యే పూజలు

కొల్చారం, జూన్10 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని జైన దైవాలయంలో 23వ తీర్థంకరుడు పార్శ్వనాథస్వామిని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి శనివారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జైన దేవాలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పార్శ్వనాథునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. జైన దేవాలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జైన దేవాలయం కమిటీ చైర్మన్ సుమిత్‌చంద్ పాండ్యా, నాయకులు రాజాగౌడ్, మనోహర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

ప్రజలకు మేలు జరిగేలా పని చేయాలి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :

పరిపాలనలో వచ్చిన మార్పులతో ప్రజలకు మేలు జరిగేలా పని చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సూపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ముందుగా రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బైండ్ల విజయకుమార్,గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుశీల్ కుమార్ గౌడ్,అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ,అడిషనల్ ఎస్పీ మురళీధర్,డిఆర్ఓ అశోక్ కుమార్,జిల్లా అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించారు.సభా కార్యక్రమాన్ని వందేమాతర గీతంలో మొదలుపెట్టారు. కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యఅతిథి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడు తూ.....ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరేలా పని చేసినట్లుయితే ఫలితాలు వస్తాయన్నారు.ప్రజలు ప్రజాప్రతినిధులు ,అధికా రులు కలిసి పనిచేయడం వల్ల సుపరిపాలన సాధ్యమవుతుందని కలెక్టర్ అన్నారు. శాఖల్లో స్పష్టమైన మార్పులతో రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తూ ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు.ప్రభుత్వం పరిపాలనలో ఎన్నో సంస్కరణలు తీసు కువచ్చి పాలన ప్రజల చెంతకే రావడం జరుగుతుందని అని కలెక్టర్ అన్నారు. పరిపాలన సంస్కరణలో ప్రక్షాళన చేస్తూ ప్రజలకు పరిపాలన సౌలభ్యంగా ఉండే విధంగా జిల్లాలను,మండలాలలను నూతన ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డాక వికారాబాద్ జిల్లాను ఏర్పాటు చేసుకొని రెండు రెవె న్యూ డివిజన్లను,రెండు మున్సిపాలిటీలు ఉన్న వాటిని నాలు మున్సిపాలిటీగా ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు.జిల్లాలో 17 మండలాలు ఉండగా నూతనంగా మూడు మండలాలను ఏర్పాటు చేసుకొని పరిపాలన సౌలభ్యాన్ని కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు.రాష్ట్రం ఏర్పాడ్డక శాంతి భద్రతలకు ఎలాంటి విఘా తం కలగకుండా మన రక్షణ కోరకు పోలీస్ వ్యవస్థ పని చేస్తుందని నమ్మకాన్ని కల్పిస్తూ ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని ప్రవేశపెట్టి నూతనంగా పోలీస్ స్టేషన్లను ఏర్పా టు చేసుకోవడం జరిగిందన్నారు.మహిళల రక్షణ కొరకు షీ టీంల ఏర్పాటు ఆన్‌లై న్ మోసాలకు గురికాకుండా ప్రజలకు పోలీసు యంత్రాంగం అవగాహన కార్యక్ర మాలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని గుర్తు చేశారు. అనంతర బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బైండ్ల విజయ కుమార్,అదనపు కలెక్టర్ రాహుల్ శర్మలు కూడా పరిపాలన గురించి వివరం చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ జానకి రెడ్డి,మిషన్ భగిరథ ఎస్ఈ ఆంజనేయులు, నీటిపారుదల శాఖ ఇఇ హెప్సిబాహ్,వ్యవసాయ శాఖ అధికారి గోపాల్ ,పంచాయతీ శాఖ అధికారి తరుణ్ కుమార్,టిఎస్ఎస్పీడిసిఎల్ జయరాజ్, పోలీస్ శాఖ అడిషనల్ ఎస్పీ మురళీధర్,,జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుశీల్ కుమా ర్‌గౌడ్ ,వికారాబాద్ ,తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్‌లు చిగుళ్లపల్లి మంజుల రమేష్, స్వప్న పరిమల్‌లతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ పంచాయతీగా మాదుర పంచాయతీ

మంత్రి నుండి అవార్డు అందుకుంటున్న సర్పంచ్ మాధవి

హత్నూర, జూన్ 10, ప్రభాతవార్త: హత్నూర మండలం మాదుర గ్రామ పంచాయతీ ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డుకు కైవసం చేసుకుంది. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం నిర్వహించిన సుపరిపాలన దినోత్సవంలో బాగంగా ఉత్తమ సేవలు,అభివృద్ధి పనులు చేసినందుకుగాను జిల్లాలో ఎంపిక చేసిన ఉత్తమ గ్రామపంచాయతీలకు సంగారెడ్డిలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రఆర్థిక మంత్రి హరీష్‌రావు ఉత్తమ పంచాయతీలకు అవార్డులను అందజేశారు. ఇందులో భాగంగా హత్నూర మండలం మాదుర గ్రామపంచాయతీ సర్పంచ్ గౌండ్ల మాధవినవీన్‌గౌడ్‌కు ఉత్తమ పంచాయతీ అవార్డును అందజేశారు.అవార్డు అందుకున్న వారిలో సర్పంచ్‌తో పాటు ఎంపిడిఓ శారదాదేవి, ఎంపిటి సువర్ణ,పంచాయతీ కార్యదర్శిలు ఉన్నారు.ఆవార్డు రావడం బాధ్యతలను మరింత పెంచిందని, సహకరించిన శాసన సభ్యులు మదన్‌రెడ్డికి,గ్రామస్థులకు అధికారులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

పైప్‌లైన్ లీకేజీ...వృధాగా పోతున్న మంచినీరు

ధారూర్, జూన్ 10 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ నీరు వృధాగా పోతుంటే అధికారులు పట్టించుకోవడం లేదు.ధారుర్ మండల పరిధిలోని అల్లపూర్ గ్రామంలో మసీ దు సమీపంలో రోడ్డుపై మిషన్ భగీరథ పైపు లైన్ లీకేజ్ కావ డంతో రోడ్డుపై వృధాగా నీళ్ల పారుతున్నాయి.రోడ్డుపై వాహనా లు నడవడంతో లీకేజీ వద్ద గుంతల ఏర్పడి ముకిలీనీళ్ల తిరిగి పైప్‌లైన్‌లో వెళ్లడంతో ప్రజలు రోగాలబారిన పడుతున్నారు. ఎన్నిసార్లు సర్పంచ్, పంచాయతీ కార్యదర్శికు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికైనా సం బంధిత అధికారులు వెంటనే స్పందించి లీకేజీ అయిన పైపులై న్‌ను మరమ్మతులు చేసి,ప్రజలు రోగాల బారిన పడకుండా చూ డాలని కోరుతున్నారు.

ఎమ్మెల్యే దృష్టికి సమస్య..వెంటనే పరిష్కారం

ధారూర్ జూన్10,ప్రభాతవార్త :

ధారూర్ మండల పరిధిలోని రాంపూర్ గ్రామ ప్రజలు ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ దృష్టికి కరెంటుసమస్యలు తీసుకొచ్చా రు.ఎమ్మెల్యే స్పందించి వెంటనే విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి,రాంపూర్ గ్రామ పంట పొలాలలో వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాలని,అవసరమైన చోట నూతన స్తం భాలు ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశిం చారు.ఎమ్మెల్యే ఆదేశాలతో విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి సమస్యలను పూర్తి చేశారు.రాంపూర్ గ్రామ ప్రజలు, రైతులు ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ.. గ్రామాల్లో ఏ సమస్య ఉండని తమ దృష్టికి తీసుకురావాలని,తను ప్రజల మనిషినని తెలిపారు.ప్రజలకు ఎల్లవేళలా అందు బాటులో ఉంటానని అన్నారు.

గట్టమైసమ్మ దేవాలయానికి మాజీ ఎంపిపి పద్మాజగన్‌రెడ్డి విరాళం

మేడ్చల్, జూన్ 10. ప్రభాతవార్త ఃి

ఆలయాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తున్నామని మేడ్చల్ మాజీ ఎంపిపి పద్మాజగన్‌రెడ్డి అన్నారు. గుండ్లపోచం పల్లి మున్సిపాలిటీలోని సుతారిగూడలో నూతనంగా నిర్మించిన కట్టమైసమ్మ ఆలయానికి మాజీ ఎంపిపి రూ.50 వేల విరాళాన్ని శనివారం ఆలయ నిర్వహకులకు అంద జేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి దంపతులను సన్మానించారు. అనంత రం ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఆలయాలు వెలువడం శుభ పరినామమని, ఆలయాలతో గ్రామాలు భక్తిభావంతో శోభిల్లు తాయని అన్నారు. తన వంతు సహకారంగా ఆలయానికి విరా ళం అందజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు రజితా వెంకటేష్, పెంటయ్య, గౌడవెల్లి గ్రామ మాజీ సర్పంచ్ జగన్‌రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ వెంకటేష్ పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలి

షాబాద్, జూన్ 10 ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంత క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. షాబాద ప్రీమియర్ లీగ్ 2 క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం పీఆర్ఆర్ మినీ స్టేడియంలో ఆయన పోటీలు ప్రారం భించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మారు మూల గ్రామాల్లోని యువత క్రీడల్లో రాణించేందుకు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. గ్రామీణ యువకులు క్రీడల్లో రాణించి మండలానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాల న్నారు. క్రీడాకారులకు మావంతు సహాయసహకారాలు ఎప్పుడు ఉంటాయన్నారు. ఈ క్రీడల్లో మంచి ప్రతిభ కనబర్చిన క్రీడాకా రులకు క్రికెట్ మొదటి బహుమతి రూ.50వేలు, రెండవ బహుమతి రూ.30వేలు, మూడవ బహుమతి రూ.20వేల నగదుతో పాటు బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రీడల్లో మొత్తం 8జట్లు తలపడనున్నట్లు తెలిపారు.

ప్రతిభ చాటిన విద్యార్థులను మెమెంటోలను అందజేస్తున్న దృశ్యం

విద్యార్థులక సన్మానం

సదాశివపేట, జూన్ 10, ప్రభాతవార్త: పట్టణంతోపాటు మండలంలోని పాఠశాలలు, కళాశాలల్లో వార్షిక పరీక్షల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను మన సమాజం ఫౌండేషన్ వ్యవస్థాపకులు మదుపతి మహేష్‌స్వామి ఘనంగా సన్మానించారు. పట్టణంలోని యంజి బెనిక్విట్ హాల్‌లో శనివారం విద్యార్థులను సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఒ డి.అంజయ్య, సదాశివపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నవీన్‌కుమార్ హాజరై విద్యార్థులను అభినందించి సత్కరించి మెమోంటోలు అందచేశారు. కాగా ఈ కార్యక్రమానికి హాజరైన అతిథులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మన సమాజం ఫౌండేసన్ ఉపాధ్యక్షులు మఠం రాచన్నస్వామి, ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, కోశాధికారి సంతోషికుమార్, గౌరవ సలహాదారులు చక్రేశ్వర్, శ్రీనివాస్, కరుణాకర్, రవీందర్, హరీష్ కుమార్, మల్లికార్జున్ విజయ్ కుమార్, కేదార్‌నాథ్, యాదగిరి, శివప్రసాద్, మల్లేశం, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా వెంకటరెడ్డి బాధ్యతల స్వీకరణ

జహీరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త: జహీరాబాద్ రెవిన్యూ డివిజన్ అధికారిగా (ఆర్‌డిఓ) కె.వెంకటరెడ్డి శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయానికి చేరుకున్న వెంకటరెడ్డిని జహీరాబాద్, మొగుడంపల్లి మండలాల తహసీల్దార్‌లు జె స్వామి, ప్రేమ్‌కుమార్‌లు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పిలికారు. సూర్యపేట జిల్లా హుజుర్‌నగర్ ఆర్డీఓగా బాధ్యతలు నిర్వహించిన వెంకటరెడ్డిని జహీరాబాద్ ఆర్‌డిఓగా బదిలీ చేయగా శనివారం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇంత వరకు జహీరాబాద్ ఆర్‌డిఓగా విధులు నిర్వహించిన రమేష్‌బాబును సిద్దిపేట జిల్లాలకు బదిలీ చేసిన విషయం పాఠకులకు విధితమే.

రేపు ఆలయ హుండీ లెక్కింపు

మనూర్, జూన్ 10, ప్రభాతవార్త: మండలంలోని బోరంచ గ్రామంలో భక్తులతో నిత్యపూజలందుకుంటున్న బోరంచ నల్లపోచమ్మ ఆలయ హుండీని ఈ నెల 12వ తారీఖున లెక్కించనున్నట్లు ఆలయ ఈఓ మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆలయంలో 7 వారాల జాతర ఉత్సవాలు గురువారంతో ఘనంగా ముగిసాయి. 7 వారాల జాతర ఉత్సవాలకు తెలంగాణ రాష్ట్రంతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని అమ్మవారి దర్శనం చేసుకున్న విషయం పాఠకులకు విధితమే. 12వ తారీఖున ఉదయం 11 గంటలకు ఆలయ హుండీని లెక్కించనున్నట్లు మోహన్‌రెడ్డి వివరించారు.

అయ్యప్ప ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం

పటాన్‌చెరువు, జూన్ 10, ప్రభాతవార్త: జిన్నారం మండలం ఊట్ల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప ఆలయ నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ తనవంతు సహాయంగా రూ.51 వేలు ఆలయ కమిటీ సభ్యులు ఊట్ల సర్పంచ్ కొరివి ఆంజనేయులు, పట్లోళ్ల జాంగిర్‌రెడ్డి, జింకల శ్రీనివాస్, వీరయ్య గురుస్వామి, సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల వైస్ ఎంపిపి గంగు రమేష్, ఊట్ల ఉపసర్పంచ్ జింకల రవి, వార్డు మెంబర్ పూజ శ్రీకాంత్, పట్లోళ్ల మహేందర్‌రెడ్డి, నందుగౌడ్, జింకల మధు, బుషి శ్రీశైలం, గంగు రాజు పలువురు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

12న సంగారెడ్డిలో తెలంగాణ రన్

సంగారెడ్డి టౌన్, జూన్ 10, ప్రభాతవార్త: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 12వ తారీఖున ఉదయం 6గంటలకు తెలంగాణ రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంగారెడ్డి డిఎస్‌పి బి రవీంద్రారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని జిల్లా పోలీసు కార్యాలయం నుంచి తెలంగాణ రన్ ప్రారంభం అయి కొత్త బస్టాండ్ చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమాలతో రన్ కార్యక్రమం ముగుస్తుందన్నారు. రన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, జిల్లా ఎస్‌పి రమణకుమార్, జిల్లా ప్రముఖులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటున్నట్లు వివరించారు. పట్టణ ప్రజలు, యువత రన్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని డిఎస్